రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతో జిల్లాకు బిపిసిఎల్ కంపెనీ ఏర్పాటు

- బిపిసిఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థ న జిల్లాకు రావడం గొప్ప విశేషం
- 1లక్ష 3 వేల కోట్ల రూపాయలతో సుమారు 5 వేల ఎకరాలలో భారత్ పెట్రోలియం కంపెనీ రిఫైనరీ ప్లాంట్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల
- కంపెనీ శంకుస్థాపన నాడే నైపుణ్యత శిక్షణ సంస్థకు కూడా శంకుస్థాపన జరిగే విధంగా చర్యలు
- ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 12,500 మందికి ఉపాధి అవకాశాలు
- స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, డిశంబరు 5, ప్రభాతవార్త సుమారు లక్ష మూడు వేల కోట్ల రూపాయలతో ఐదువేల పైచిలుకు ఎకరాలలో ప్రతిపాదిత బీపీసీఎల్ రిఫైనరీ కంపెనీ గుడ్లూరు మండలం చేవూరు గ్రామం వద్ద ఏర్పాటు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ హిమాన్ష శుక్లా పేర్కొన్నారు. శుక్రవారం రామాయపట్నం పోర్టు సమీపంలో బిపిసిఎల్ ఏర్పాటుచేసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బీపీసీఎల్ అనేది కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థఅని వారు బ్యాంకుల నుండి ఎటువంటి అప్పులు తీసుకోవలసిన అవసరం లేదన్నారు. లక్ష మూడు వేల కోట్ల రూపాయల సొంత నిధులతో రిఫైనరీ ప్లాంటు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చేవూరు, రావూరు, చెన్నయ పాలెం, రుద్రకోట తదితర గ్రామాల నుండి ప్రజలు విస్తృత స్థాయిలో పాల్గొని విలువ గల ప్రశ్నలు సంధించడంతోపాటు క్రమ పద్ధతిలో వ్యవహరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు స్థానిక శాసనసభ్యులు లేవనెత్తిన పలు అంశాలు మొత్తం రికార్డు చేయబడిందని సదురు రికార్డు రూపంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. సరైన నివేదికన ఆధారంగా రాతపూర్వకంగా అందరికీ తెలియజేయడం జరుగుతుంద న్నారు. బిపిసిఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థ మోసపూరితమైనది కాదని ఈ కంపెనీ వల్ల రాబోయే 25,30 సంవత్సరములలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. స్థానిక శాసనసభ్యులు , రైతులు ప్రజలు కోరిన విధంగా కంపెనీ ఏర్పాటుకు శంకుస్థాపన నాడే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్కు కూడా శంకుస్థాపన చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల తరపున మాట్లాడిన 19 మంది రైతుల అభిప్రాయాలను వివరిస్తూ నైపుణ్యత శిక్షణ సంస్థను ఏర్పాటు చేసి యువతకు కంపెనీలో అవకాశాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే పచ్చదనం పెంపొందించేందుకు , కంపెనీ అవసరమైన చోట మహిళల అవసరాన్ని గుర్తించి వారికి సరైన ఉపాధి అవకాశం కల్పించాలని ఆయన అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని అలాగే రైతు కూలీలను మత్స్యకారులను ఆదుకోవాలని అన్నారు. విద్య, ఉపాధి, ఉచిత వైద్యం వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున సి ఎస్ ఆర్ నిధులతో చేయడంతో పాటు కొన్ని గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. గతంలో కొన్ని కంపెనీలు ఇచ్చిన వాగ్దానాలను మరిచారని అలాకాకుండా బిపిసిఎల్ కంపెనీ ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చేలా చూడాలన్నారు. బిపిసిఎల్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ కంపెనీ ఏర్పాటుకు శంకుస్థాపన నాడే నైపుణ్యత శిక్షణ సెంటర్ కికూడా శంకుస్థాపన చేయడం జరుగుతుందని ప్రజలలో బీపీసీఎల్ కంపెనీ పైన అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామం నుండి నలుగురిని ఎంపిక చేసి పంపినట్లయితే వారిని బిపిసిఎల్ కంపెనీ సొంత ఖర్చులతో కంపెనీ ఉన్నచోట అక్కడి వసతులను ఏర్పాట్లను చూసే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బిపిసిఎల్ కంపెనీ పై ఎటువంటి ఆపోహలు లేకుండా చేయడం జరుగుతుందన్నారు. స్థానికులకు ఉపాధి కల్పనలో 70% శాతం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కంపెనీ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా చాలామందికి జీవనోపాధి ఏర్పడుతుందన్నారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ అశోక్ కుమార్ నేతృత్వంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి చైతన్య వివిధ శాఖల అధికారులు కంపెనీ ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

కండలేరులో 60.270 టీయంసీల నీటిమట్టం

రాపూరు, డిసెంబరు 5, ప్రభాతవార్త మండలంలోని కండలేరు జలాశయంలో శుక్రవారం మధ్యాహ్నానికి 60.270 టీయంసీల నీటిమట్టం నమోదు అయిన ట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపా రు. వరదనీటి రూపేణా జలాశయంలోకి 1770 క్యూసెక్కులు, సోమశిల..కండలేరు వరద కాలువ ద్వారా 150 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1920 క్యూసెక్కుల నీరు జలాశయం లోకి వస్తుండగా జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 30 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1840 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1920 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలను అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేయాలన్నది నా లక్ష్యం

- నెల్లూరులో ఘనంగా జరిగిన మెగా పేటీఎం 3.0 కార్యక్రమం
- వీఆర్‌హైస్కూల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి
- యువనేత నారా లోకేష్ సహకారంతో వచ్చే సంవత్సరంలో నెల్లూరులో 15 స్కూల్స్‌ను రెడీ చేస్తాం
- 15 పాఠశాలల్లో ఫౌండేషన్ కోర్స్ ప్రారంభిస్తాం
- నారాయణ స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇస్తాం
- సీఎం ప్రవేశపెట్టిన పీ 4 ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేస్తాం
- మంత్రి నారాయణ

నెల్లూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త – వైద్యం ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేయాలనేదే తమ ముఖ్య లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరులోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమావేశానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు భారీగా తరలివచ్చారు. నగరంలోని ఎంఎస్ఎం, ఆర్ఎస్ఆర్, వీఆర్సీ, మూలాపేట గర్ల్స్ హైస్కూల్స్‌లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాక్ అసెంబ్లీలో ప్రతిభ చాటి సీఎం వద్ద ప్రశంసలు పొందిన మల్లెల సంజీవయ్య స్కూల్ విద్యార్థినీ మేమ హర్షితను మంత్రి నారాయణ సన్మానించారు. అదే విధంగా జాయతీ స్థాయి క్రీడా పోటీలకు సెలెక్ట్ అయిన ఆరుమంది విద్యార్థినీ, విద్యార్థులను కూడా అభినందించారు. తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న మంత్రిని విద్యార్థులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. వీఆర్సీ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనాన్ని మంత్రి నారాయణ పరిశీలించారు. భోజన నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని మంత్రి భోజనం చేశారు. తమతో పాటు కలిసి భోజనం చేసిన మంత్రికి విద్యార్థులకు థాంక్యూ సార్ అంటూ స్లోగన్స్ ఇచ్చారు. సౌక్యాలు సదుపాయాలతో పాటు విద్యాబోధన బాగుందని మంత్రికి చిన్నారులు తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. తాను ఉపాధ్యాయుడి గానే తన జర్నీ ప్రారంభించి.. కష్టపడి ఉన్నత స్థాయికి చేరానని తెలిపారు. దేశ వ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థలను విస్తరింపచేశానని, వాటి బాధ్యతలు తన పిల్లలకు అప్పచెప్పానన్నారు. నారాయణలో 6,50,000వేల మంది విద్యార్థులు 50,000వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. సీటిలోని ప్రభుత్వ పాఠశాలను అంతర్జా తీయ ప్రమాణాలతో సిద్ధం చేయాలన్నదే తన లక్ష్యం అని తెలిపారు. అందులో భాగంగానే వీఆర్సీ ని అన్ని హంగులతో ప్రాంభించామన్నారు. యువనే త లోకేష్ సహకారంతో మరో పదిహేను హైస్కూ ల్స్‌ని వచ్చే విద్యాసంవ త్సరానికి వీఆర్సీ తరహాలో రెడీ చేస్తామన్నారు. 50 వేల చదరపు అడుగుల్లో నిర్మాణాలు చేపట్టి నూతన శోభ తెస్తామన్నారు. స్కూల్స్‌ని దత్తత తీసుకొనేందుకు ముందుకు వచ్చిన దాతలకు మంత్రి నారాయణ ప్రత్యేక ధన్యదాలు తెలిపారు. ఈ నెల నుంచి పదిహేను హైస్కూల్స్‌లో ఫౌండేషన్ కోర్సు ప్రారంభిస్తామన్నా రు. నారాయణ ఫ్యాకల్టీ ఉపాధ్యా యులకు శిక్షణ ఇస్తారన్నారు. నారాయణ స్టడీ మెటీరియల్ ఉచితంగా అందిస్తామని, ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు నారాయణ విద్యాసంస్థల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాం ఠశాలల ఉపాధ్యాయులు ఫౌండేషన్ కోర్స్‌కి సహకరించాలన్నారు. మా నాన్న ప్రైవేటు బస్సు కండక్టర్ అని తెలియజేశారు. మా అమ్మ అంతగా చదువుకోలేదని, పేదరికం నుంచి వచ్చి ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. పేదరికం ఎదుగుదలకు ఆటంకం కాదన్నారు. భాగా చదువుకొంటే పేదరికా న్ని జయించి ఉన్నత స్థాయికి ఎదగొచ్చన్నారు. సీఎం ప్రవేశపెట్టిన పీ 4 ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధితో పాటు నగరాభివృద్ధికి మంత్రి నారాయణ కృషి చేస్తున్నారని, పేద పిల్లలకు ఉన్నత విద్య అందించడంపై దృష్టిపెట్టారన్నారు. నారాయణ విద్యాసంస్థల కంటే గొప్పగా ప్రభుత్వ స్కూల్స్‌ని సిద్ధం చేస్తున్నారని పేద కుటుంబం నుంచి వచ్చి ఉన్నత స్థాయికి ఎదిగానని చెప్పుకొనే గొప్ప వ్యక్తి మంత్రి గారని తెలిపారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో గెలిపించిన నగర వాసుల అభ్యున్నతికి మంత్రి నారాయణ కృషి చేస్తున్నాని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారని తెలిపారు. మూతపడ్డ వీఆర్సీని అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేశారని, మరో పదిహేను హైస్కూల్స్‌ని వీఆర్సీ తరహాలో ఆధునీకరిస్తున్నారని ఆర్ఎస్ఆర్ స్కూల్ ఆధునీకరణకు ముందుకొచ్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్పొరేషన్ కమీషనర్ నందన్, డీఈఓ బాలరాజు, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, కార్పొరేటర్ కర్రం ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ ఉచ్చి భువనేశ్వర ప్రసాద్, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, హెడ్ మాస్టర్లు మోహన్‌రెడ్డి, హరి ప్రసాద్, మధుసూదన్‌బాబు, వెంకటరావు, డీఎస్ఆర్ గ్రూపు ప్రతినిధి కృష్ణ ప్రసాద్, అనిల్, వీఆర్ కనస్ట్రక్షన్స్ గ్రూపు ప్రతినిధి కృష్ణారెడ్డి, స్థానిక టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, డిసెంబరు 5, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 25594 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 74.055టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి50, పెన్నా డెల్టా 0, కండలేరు వరద కాలువకు 2000 క్యూసెక్కులు, పెన్నా నదికి 19950 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 100.043 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

విద్యాశాఖలో నూతన సంస్కరణలు : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

చేజర్ల డిసెంబర్ 5 ప్రభాతవార్త రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ నేతృత్వంలో విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు అమలు జరుగుతున్నాయని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కున్నారు. చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

♦ విద్యతోపాటు విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను పెంచే దిశగా పనిచేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల ప్రోగ్రస్,రిపోర్టలను పరిశీలించి తల్లిదండ్రులతో మాట్లాడారు. అలాగే లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యాను అందించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కున్నారు.తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య ఒక మంచి అనుబంధం ఉండాలని పాఠశాలలను సమాజానికి మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఆలోచనల మేరకు మెగా పేటిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ బిడ్డల బాగోగులు, పాఠశాల హాజరుశాతం విద్యార్థుల ప్రగతి నివేదికలు, డొక్కాసీతమ్మ మధ్యహ్న బోజన పథకం తదితర విషయాలపై తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల మధ్య అర్థవంతమైన చర్చి జరిగి సమస్యల పరిష్కారానికి విద్యాభివృద్ధికి ఈ సమావేశం వేదిక అవుతుందని అన్నారు. కేవలం ఉపాధ్యాయుల పర్యవేక్షణ మాత్రమే కాకుండా ఇంట్లో కూడా తల్లిదండ్రులు తమ బిడ్డలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఉపాధ్యాయులది, విద్యార్థులది విడదీయలేని అనుబంధం అన్నారు. విద్యార్థులందరు తమ గురువులను గౌరవించాలని సూచించారు. క్రమశిక్షణ పట్టుదల ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలను అధికమించి పాఠశాలకు, సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొనిరావాలని సూచించారు,రేపటి తరం భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని దృడ సంకల్పంతో విద్యారంగంలో అనేక సరికొత్త సంస్కరణలను కోట్లాదిరూపాయాలతో తమ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని అన్నారు. ఇతర రాష్ట్రాలు దేశాలలో ఉన్న విద్యా విధానాన్ని విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ స్వయంగా పరిశీలించి అత్యుత్తమ విద్యాప్రమాణాలను మన విద్యార్థులకు అందించేందుకు విద్యావ్యవస్థకు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యహ్న బోజన పథకంలో నాణ్యమైన పౌష్టికాహారం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు,లీప్ యాప్ ద్వారా విద్యార్థుల ప్రగతి తదితర కార్యాక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యాలయాలలో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు విద్యాబోదన చేస్తున్నారని తామంతా ప్రభుత్వ విద్యాలయాలలో చదివి ఉన్నత స్థానాలు సాధించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కోరారు. పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యహ్న బోజనంలో భాగంగా సహపంక్తి బోజనం చేశారు. బోజనం మెను ఏలా ఉంది. అన్ని ఆహార పదార్థాలు బాగున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ పావని,డిడిఒ రమణయ్య, డిప్యూటి డిఇఒ జానకిరామ్, ఎంపిడిఒ అమర్, తహసీల్దారు మస్తానయ్య, ఎంఇఒలు ఇందిరా మస్తానయ్య,పాఠశాల హెచ్ఎం శ్రావణ్, అసిస్టెంట్ హెచ్ఎం రమేష్‌బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు,పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొండ కింద పడవేసిన మెడికల్ వ్యర్థాలు

సంగం ప్రాధమిక ఆరోగ్యకేంద్రానికి సంబంధం లేదు

సంగం డిసెంబర్ 5 ప్రభాతవార్త సంగం కొండ సమీపంలో జాతీయ రహదారి పక్కన పొదలలో పడవేసిన వ్యర్థాలను సంగం పిహెచ్‌సి డాక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. మెడికల్ వ్యర్థాలు

సంగం ప్రాధమిక ఆరోగ్యకేంద్రానికి సంబంధించినవి కాదని స్పష్టం చేశారు.మెడికల్ వ్యర్థాలు ఎక్కడి నుండి వచ్చాయి అనే విషయాన్ని పూర్తి స్థాయిలో విచారించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఇతర ప్రాంతానికి సంబంధించిన వారు కొండకింద పారవేసి వెళ్ళి ఉండవచ్చునని వారు అనుమానం వ్యక్తం చేశారు.

పేరంట్ టీచరు సమావేశాలు విద్యాభివృద్ధికి దోహదం

జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల

కందుకూరు డిశంబరు 5 ప్రభాతవార్త పేరంట్ టీచరు సమావేశాలు విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదం చేస్తాయని నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్ష శుక్లా అన్నారు. ఈ కార్యక్రమం వలన సమావేశాల వలన పిల్లలు అన్ని విధాన ఆక్టివిటీస్ పై అవగాహన కల్పించేందుకు అవకాశం ఏర్పడిందని ఆయన అన్నారు.శుక్రవారం గుడ్లూరు మండలం చేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.పాఠశాలలో విద్యాబోధన విధానాన్ని నిశితంగా పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశాల సందర్భంగా 1,77లక్షల మంది విద్యార్థులు 10వేల మంది దాకా టీచర్లు మరియు ఎస్ఎంసి సభ్యులు తదితరులు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఉపాధ్యాయుడు విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి తల్లిదండ్రులకు తెలియజేయాలి అన్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీడా పరికరాల మరియు పుస్తకాల ప్రదర్శనను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో తరచూ ఒకరితో ఒకరు మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.విద్యార్థుల నడివడిక వేరు వేరు ప్రాంతాలలో విభిన్న దోరణిల్లో ఉంటుందన్నారు. దాన్ని తరచూ తల్లిదండ్రులు పరిశీలించాలన్నారు.సామాజిక మాధ్యమాలుతోపాటు చరవాణి ద్వారా 17 ఏళ్ల వయసులో తెలుసుకోవాల్సిన విషయాలన్నీ 10 ఏళ్లకే తెలుసుకుంటున్నారని తెలిపారు. పిల్లలలో చరవాణీ వాడకం తగ్గించాలన్నారు. దాని వలన కలిగే దుష్పరిణామాలను వివరించారు.స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యాశాఖలో సంస్కరణలు చాలా వచ్చాయన్నారు.తల్లికివందనం పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు ఆకర్షిస్తుందన్నారు. కార్పొరేట్ స్థాయి విద్య ప్రభుత్వ పాఠశాలలలోఅందిస్తున్నామన్నారు. ఆటస్థలం అందుబాటులో ఉండడం వలన ప్రభుత్వ పాఠశాలలలో క్రీడలకు అవకాశం ఉందన్నారు. క్రీడల వలన మానసిక,శారీరక ధైర్యాన్ని పొందవచ్చు అన్నారు. విద్యాసంవత్సరం

ఆరంభంలోనే పాఠ్య పుస్తకాలతో పాటు నాణ్యమైన బట్టలు, బూట్లు అందించడం జరుగుతున్నదని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంలో నాణ్యమైన బియ్యాన్ని వాడి విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ అధికారి వెంకటప్పయ్య మాట్లాడుతూ మెగా పిటిఎం 3.0 ముఖ్య ఉద్దేశం విద్యార్థుల మధ్య సమన్వయమన్నారు.

హోలీ స్టిక్ కార్డుల వలన విద్యార్థుల ప్రోగ్రెస్ ను ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. పాఠశాలలో 12 గదులు ఉన్నాయని గదులు ల్యాబ్ వరకు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. పాఠశాలలో ఆరు నుండి పది వరకు క్లాసులు ఐదు సెక్షన్ల ద్వారా నిర్వహిస్తున్నామని మొత్తం 120 మంది దాకా విద్యార్థులు ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చిన్న వెంకయ్య, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, మండల అధికారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు, పాఠశాల అబివృద్ధే లక్ష్యంగా మెగా పేరెంట్స్ మీటింగ్‌లు

- ప్రణాళికబద్ధమైన కార్యచరణం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమన్వయంతో మెరుగైన ఫలితాలను సాధించగలరు
- కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులు
- శాసనమండలి సభ్యులు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర

దగదర్తి, డిసెంబర్ 5, ప్రభాతవార్త దగదర్తి మండలం అనంతవరం లైన్స్ నగర్ కాలనీలోని పరిషత్ ప్రాధమిక పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్‌లో శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్‌లను పండుగ వాతావరణంలో జరుపుతోంది కూటమి ప్రభుత్వం. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి సాధిస్తాయి. వారి మధ్య సమన్వయం కోసమే మెగా పేరెంట్స్ మీటింగ్‌లు. కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, బడుగు, బలహీన మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులను అందిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కార్పొరేట్ స్థాయివసతులను అందించేందుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. పాఠశాల అభివృద్ధి దిశగా బాటలు వేయాలని ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని ఈ సందర్భంగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నరేష్, ఉపాధ్యాయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మంద శీనయ్య, పోడేకల మాలకొండయ్య, యలమందయ్య, అనిల్, పూర్వ విద్యార్థులు ప్రవీణ్, సురేంద్ర, సుదర్శన్, సందీప్, సుకుమార్, శ్యామ్, గ్రామస్తులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పిల్లల తల్లిదండ్రుల తో ఆత్మీయ సమావేశం

మనుబోలు డిసెంబర్ 5 ప్రభాతవార్త : మనుబోలు మండలంలోని పాఠశాలలో పిల్లల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. మనుబోలులోని జిల్లా పరిషత్ ఉన్నత పాం ాశాలలో జడ్పిటీసి అనిత ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈకార్యక్రమంలో ముఖ్యంగా రాబోవు పదోరగతి పరీక్షల విద్యార్థులు బాగా రాయాలని మంచి మార్కులతో ఉత్తీర్ణ త కావాలని ఆకాంక్షించారు. అక్కం పేట గ్రామంలోని ఎన్ఎస్ ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ పాఠశాలకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. అని ఆగ్రామ సర్పంచ్ జాంబవతి తెలిపారు.పిల్లలు విద్యాబుద్ధులతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుం టున్నా రన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు,పిల్లలు, తల్లిదండ్రులు పాల్గోన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అదిరోహించాలి

సీతారామపురం డిసెంబర్ 5ప్రభాతవార్త : విద్యార్థుల చదువులపై ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రులు కూడా శ్రద్ధ చూ పాలని మాజీ జడ్పిటిసి సభ్యురాలు కలివెల జ్యోతి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ం ఆదేశాల మేరకు సీతారామపురం మండల లోని అని ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ 3.0 కార్యక్రమాలు జరిగాయి.అందులో భాగంగా సీతారామపురంలోని ఆదర్శ పాఠశాలలో పాల్గో న్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు విద్యార్థుల ఉన్నత భవిష్యత్తులో ఉపాధ్యాయులే కాక, తల్లిదం డ్రుల నిర్ణయాలు కూడా కీలకమైనవి అని అన్నారు. విద్యార్థులందరు విద్యలోనే కాక క్రమశిక్షణలను ఉన్నత విలువలను కలిగి సమాజానికి మంచి సేవలు అందిస్తు కుటుంబానికి చదవిని పాఠశాలలకు మంచి పేరు తీసుకొనిరావాలని అన్నారు. పాఠశాల ప్రిన్సి పల్ సమీరారెడ్డి,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

మాదరాజుగూడూరు రహదారి అభివృద్ధికి శంకుస్థాపన సిద్ధం

– రూ.4.90 కోట్ల నిధులతో భారీ ప్రాజెక్టు

నెల్లూరు రూరల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని మాద రాజుగూడూరు గ్రామ ప్రధాన రహదారి అభి వృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం త్వరలో జరగనుండగా, మొత్తం రూ.4కోట్లు 90 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజె క్టును టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆర్‌అండ్‌బి అధికారులతో కలిసి పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేగంగా సాగుతున్నాయని ఆయన తెలిపారు. మాటకు కట్టుబడి పని చేసే మంచి ప్రభుత్వం కూటమిదేనని హామీ ఇచ్చారు. మదరాజుగూడూరు రహదారితో పాటు రామలింగాపురం నుండి ధనలక్ష్మీపురం వరకు కృష్ణపట్నం రోడ్డుకు రూ.3 కోట్లు 50 లక్షల నిధులు మంజూరు చేయడంలో సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, రాష్ట్రఆర్‌అండ్‌బి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతిభావంతంగా పని చేస్తూ అభివృద్ధి, సంక్షేమాలను రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతుందని, చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో నెల్లూరు రూరల్‌లో ఎన్నడూ లేని రీతిలో అభివృద్ధి జరుగుతోందని గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి సారంగం గున్నయ్య, గ్రామ సర్పంచ్ సీహెచ్ వెంకటేశ్వర్లు యాదవ్, ఏపీసీఎస్ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఐటీడీపీ అధ్యక్షుడు పందిపాటి రాము, సహా పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేసేందుకు లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారు

నెల్లూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త – వైద్యం : నెల్లూరు నగరంలోని జండా వీధిలో గల పీఎన్ఎం హైస్కూల్లో నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తల్లి దండ్రులతో ముఖాముఖి నిర్వహించారు. మధ్యా హ్న భోజనం లోటుపాట్లపై తల్లిదండ్రులు అబ్దుల్ అజీజ్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన అబ్దుల్ అజీజ్ తక్షణమే భోజనం పంపేవారికి ఫోన్ చేసి మాట్లాడారు. వారం రోజులలోపు లోటుపాట్లు సరిదిద్దుకోవాలని భోజనంలో మార్పు రావాలని ఆదేశించారు. వారం తరువాత తల్లిదండ్రులతో కలిసి తమ కిచెన్ ను సంద ర్శిస్తామని వారి సూచనలు సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లా డుతూ నారా లోకేష్ చొరువతో విద్య వ్యవస్థలో ఎన్నో పెను మార్పులు వస్తున్నాయని అన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో నామమాత్రపు పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లు జరిగేవని, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ అలవర్చాల్సిన వారికి ఎర్లీ గోల్స్ సెట్ చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులది అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన పేటీఎం 2.0 గిన్నిస్ బుక్ ఆఫ్ ఓల్డ్ రికార్డ్స్‌లో నిలిచిందని, విద్య లో ఆంధ్ర రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలిపేందుకు నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. మంత్రి నారాయ ణచొ రువతో సీఎస్ఆర్ ఫ్రెండ్స్ ద్వారా వీఆర్ మున్సిపల్ హైస్కూల్ అద్భుతంగా రూపుదిద్దుకుందని, ఎంపీ వీపీఆర్, డీఎస్ఆర్ సంస్థ వారి ద్వారా మరో రెండు పాఠశాలలు అద్భుతంగా రూపుదిద్దుకోనున్నాయని అన్నారు. టీడీపీ హయాంలో చేపట్టిన సైకిళ్లు పంపిణీ కార్యక్రమాన్ని డిజిటల్ క్లాస్ రూమ్స్ వైసీపీ ప్రభు త్వం ఆపేసిందని ఎద్దేవ చేశారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు స్కూల్ లెవల్ నుంచే ఏఐ పాఠాలు నేర్పనుందని ఏఐలో నిష్ణాతులను చేయనుందని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తహసీన్, జాఫర్ షరీఫ్, ఇంతియాజ్, జమీర్, నౌషాద్, రబ్బాని, శ్రీదేవి, ఖలీల్, కాలేషా, ఫజల్, హాజీ, అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

నరుకూరులో 11 కేవీ వైర్ల భయం

తోటపల్లి గూడూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త : మండలంలోని నరుకూరు గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా 11 కేవీ విద్యుత్ వైర్లు పట్టత్వం కోల్పోయి తరచూ తెగిపడి రోడ్లపై పడుతు న్నా యి. ఇలాంటి ఘటనలు ఎన్నోసార్లు జరిగిన ప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ప్రాణాపాయం లేక పోవడం మాత్రమే గ్రామస్తులకు ఓదార్పుగా ఉంది. కానీ ఈ పరిస్థితి ఎప్పటికైనా ప్రమాదకరంగా మారవచ్చనే భయం వారిని వెంటాడుతోంది. ఉదయం మరోసారి 11 కేవీ లైన్ తెగిపడి పక్కనే వెళ్తున్న ప్రజలకు ప్రమాదం తప్పింది. ఇదే సమస్యపై గ్రామస్తులు పలుమార్లు నరుకూరు సబ్ స్టేషన్ ఏఈ పెంచల ప్రతాప్‌కి ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటి వరకు వైర్లు మార్చే చర్యలు తీసుకోలేదు. దీంతో ప్రజలు విసుగు చెంది ప్రాణ భయంతో జీవిస్తున్నారు. ఈ ఉదయం జరిగిన ఘటనపై గ్రామస్తులు సీపీఎం నాయకుడు మారుబోయిన రాజా వద్దకు వేదుకున్నారు. వెంటనే ఆయన ఏఈ పెంచల ప్రతాప్‌కి ఫోన్ చేసి సమస్య గురించి ప్రశ్నించగా, వైర్లు మార్చడానికి 10 లక్షలు ఖర్చవుతుంది. ప్రభుత్వం శాంక్షన్ చేయాలి. టైం పడు తుంది అనే సమాధానం వచ్చింది. ఈ వ్యాఖ్య గ్రామస్తుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేపింది. 10 లక్షలు ఖర్చయినా ప్రజల ప్రాణాలు ముఖ్యమయ్యాయి. ఒకరి మీద వైర్ పడితే ఆ ప్రాణాన్ని తిరిగి ఎవరు ఇవ్వగలరు? ఆ కుటుంబం ఎక్కడి వరకు నష్టపోవాలి? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల కోసం పనిచేయాల్సిన అధి కారుల నుంచే ఇలాంటి నిర్లక్ష్య వ్యాఖ్యలు రావడం ఎంతవరకు సబబో అని గ్రామస్తులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదకర పరిస్థితిని వెంటనే పరిష్కరించి, కొత్త వైర్లు వేసి శాశ్వత చర్యలు తీసు కోవాలని నరుకూరు గ్రామ ప్రజలు ప్రభుత్వం, విద్యుత్ శాఖను డిమాండ్ చేస్తున్నారు.

రౌడీలు, గంజాయి బ్యాచ్‌లపై ఉక్కుపాదం మోపండి

నెల్లూరు రూరల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శుక్రవాం సాయంత్రం రూరల్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్లతో ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. గత 18 నెలలుగా తాను , తన పార్టీ నాయకులు పోలీసు వ్యవహా రాల్లో ఎలాంటి జోక్యం చేసుకోలేదని గుర్తు చేస్తూ, ఇక ముందు అదే స్థిరత్వంతో వ్యవహా రిసా ్తమని తెలిపారు. పోలీసుల విధుల్లో తాను కానీ, తన పార్టీ నాయకులు కానీ జోక్యం చేసుకోబోమని ఎవరైనా జోక్యం చేసుకోవడానికి ప్రయత్నిస్తే పట్టించుకోవాల్సిన అవసరం లేదని అధికారులకు స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలు, రౌడీ షీటర్లు, గంజాయి బ్యాచ్‌లు, భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుని పూర్తిగా అణచివేయాలని ఆయన సూచించారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం పోలీసులకు పూర్తి నైతిక బలాన్ని ఇస్తుందని, చట్టవ్యతిరేక చర్యలపై ఎలాంటి రాజీ లేకుండా ముందుకు సాగాలని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

బిట్రగుంట డిసెంబర్ 5 ప్రభాతవార్త : బోగోలు మండలం కప్పరాలతిప్పలోని అంబే ద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డారు. తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం వల్ల ఉపాధ్యాయులు,విద్యార్థుల మధ్య ఉన్న గురు శిష్య సంబంధం తల్లిదండ్రులకు అర్థమ వుతుందన్నారు.అంతేకాకుండా ప్రభుత్వం విద్యకోసం ఎన్ని కోట్లు ఖర్చు చేస్తున్నది కూడా తెలుస్తుందన్నారు ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ సమావేశం నిర్వహించడం ఎంతైనా ప్రశంసనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఒ జయమ్మ అధికార పార్టీ నేతలు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం నేత హౌస్ అరెస్టుపై ఖండన

బిట్రగుంట డిసెంబర్ 5 ప్రభాతవార్త : కార్పొరేట్ సంస్థలకు పేదల భూములు అప్పజెప్పేందుకు ప్రభుత్వం నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలకు మద్దతుగా నిలబడిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రిని హౌస్ అరెస్టు చేయడంపై సిపిఎం డివిజనల్ సీనియర్ నేత తుమ్మల వెంకయ్య తీవ్రంగా ఖండించారు. బోగోలులోని సిపిఎం కార్యాల యంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కావలిరూరల్ మండలం రుద్రకోట, చెన్నాయపాలెం తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసుకుంటున్న పంట పొలాలను పరిశ్రమల కోసం ప్రభుత్వం బలవంతంగా లాక్కొని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్తోందని దీన్ని వ్యతిరేకిస్తూ రైతుల పక్షాన వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా పోరాటం చూస్తోందన్నారు. ఈ పోరాటంలో వ్యవసాయ కార్మిక సంఘం నేతల గొంతును బలవంతంగా నొక్కి వేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తూ వారిని గ్రామసభ రానికుండా హౌస్ అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో మండల సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా ఘంటశాల జయంతి వేడుకలు

బుచ్చి డిసెంబర్ 5 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం అంబేద్కర్ భవనంలో ఘంటశాల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కళా హృదయాలు సేవా ట్రస్టు బుచ్చి వారి ఆధ్వర్యంలో పాటల పోటీ లు నిర్వహించారు. జడ్జిలుగా రత్నకు మార్, శ్రీకర్‌బాబు, గండికోట సుధీర్ కుమార్, వ్యవహారించారు. విజేతలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులుతోపాటు పిల్లలకు ప్రశంశా పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో కళాహృదయాలు సేవా ట్రస్టు గౌరవాధ్యక్షులు జక్కా వెంకటేశ్వర్లు, అధ్యక్షులు చింతాల ప్రసాద్‌బాబు, ఉపాధ్యాక్షులు దేవరపాటి సురేష్, కార్యదర్శి కె.బాబు, కోశాధికారి అయితా వెంకటస్వామి, రామూర్తి ,సోను వెంకటరెడ్డి,దువ్వూరు ప్రశాంతిరెడ్డి, గోనుగుంట రవి, హజరత్‌బాబు, రాంబాబు, మాలకొండలరావు తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎస్ కళ్యాణ మండపం అధినేత తిరివీధి రాధయ్య ట్రస్టు సభ్యులను సన్మానించారు. కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల అభినందించారు.

ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ జలమార్గం -4 కింద ఆమోదించిన ప్రాజెక్టులేవి..?

– లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ జలమార్గం-4 కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆమోదించిన అభివృద్ధి పనులు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం లోక్‌సభలో పలు అంశాలపై ఆయన వివరాలు కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న పనులు ఎప్పటికి పూర్తవుతాయో తెలియజేయాలని, ప్రాజెక్టు ప్రారంభం నుండి సంవత్సరాల వారీగా ఎన్ డబ్ల్యూ-4 అభివృద్ధికి కేటాయించిన ,పంపిణీ చేయబడిన నిధులు, ఇప్పటి వరకు సాధించిన ప్రగతిపై ఆయన ఆరా తీశారు. ఎన్‌డ బ్ల్యూ-4 కోసం ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన వివరాలు కోరారు. ఎన్ డబ్ల్యూ-4 అభివృద్ధి, నిర్వహణలో సవాళ్లు, వాటి పరిష్కరించడానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన వివరాలు తెలియజే యాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌తో సహా జాతీయ జలమా ర్గం-4 కోసం ప్రభుత్వం ఆమోదించిన అభివృద్ధి పనుల వివరాలు తెలియజేశారు. గత ఐదేళ్లలో ఎన్‌డబ్ల్యూ -4 ద్వారా కార్గో రవాణా 41.18 మిలియన్ మెట్రిక్ టన్నులు జరిగిందని వివరించారు. ఏపీ తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరి, ఛత్తీస్‌గఢ్ పరిధిలో ఎన్ డబ్ల్యూ-4 డీపీఆర్ అప్‌డేషన్ కోసం 5.22 కోట్లు కేటాయించగా 27% శాతం పనులు పూర్తయ్యాయి. ఈ పని జులై 2026 కు పూర్తవుతుంది. ముక్యాల వద్ద బౌండరీ వాల్, రో-రో ర్యాంప్ నిర్మాణం, ఇతర సదుపాయాల కల్పనకు 13.27 కోట్లు కేటాయించగా, ఇప్పటి వరకు 18 శాతం పనులు పూర్తయ్యాయని, మిగతా పనులు జులై 2026 కు పూర్తికి టార్గెట్ నిర్ణయించామన్నారు. తెలంగాణ పరిధిలో కృష్ణానదిపై 3 స్టీల్ పాన్టూన్స్ 8.08 కోట్లతో చేపట్టగా 49% శాతం పూర్తి అయ్యాయని చెప్పారు. హరిచ్చంద్రపురం వద్ద బౌండరీవాల్, రో-రో ర్యాంప్ నిర్మాణం, ఇతర సదుపాయాల కల్పనకు 5 కోట్లు కేటాయించగా, ఇప్పటి వరకు 2 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని జులై 2026 కు పూర్తి చేస్తామన్నారు. గోదావరి నదిలో 6 స్టీల్ ప్లాంటూన్స్ ఏర్పాటుకు 11.86 కోట్లు కేటాయించగా, జనవరి 15, 2026 కు పనులు మంజూరు చేస్తామన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భద్రాచలం నుంచి పోలవరం వరకు 127 కి.మీ పోలవరం నుంచి రాజమండ్రి వరకు 44 కి.మీ, కృష్ణా నదిపై వజీరాబాద్ నుంచి పులిచింతల వరకు 86 కి.మీ, పులిచింతల నుంచి ప్రకాశం బ్యారేజ్ వరకు 71 కి.మీ తెలంగాణ పరిధిలో పులి చింతల డ్యాం నుంచి శ్రీశైలం వరకు ఎన్‌డబ్ల్యూ-4 కింద అభివృద్ధి జరుగుతుందన్నారు. 2025-26 లో (అక్టోబర్ వరకు) ఎన్‌డబ్ల్యూ-14, 53, 227 మంది ప్రయాణికులు నమోదయ్యారని, 03.12.2025 నాటికి, ఎన్‌డబ్ల్యూ-4 తో సహా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్ ద్వారా జల్యాన్ అండ్ నావిక్ పోర్టల్‌లో 740 ఓడలు నమోదు చేయబడ్డాయని వివరించారు. ఎన్‌డబ్ల్యూ-4 అభివృద్ధి, నిర్వహణలో 6 అడ్డుకట్టలు, 28 ఆనకట్టలు, 8 బ్యారేజీలు, 14 చెక్ డ్యామ్‌లు నావిగేషన్ లాక్ లేకుండా ఉన్నాయన్నారు. 114 వంతెనలు ఉండగా వీటిలో 89 వంతెనలు సురక్షితమైన నావిగేషన్ కోసం ఐడబ్ల్యూఏఐ నిర్దేశించిన నిబంధనల మేరకు లేవన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి చర్యలు తీసుకుం టున్నట్లు చెప్పారు.

నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలి : కాకాణి

ముత్తుకూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త నష్ట పోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకో వాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ముత్తుకూరు మండలంలో డమ్మాయిపాళెం గ్రామా లలో పర్యటించారు. దిత్వా తుఫాను ప్రభావిత ప్రాంతాలలో రైతులు, ప్రజలతో కలిసి మా జీ మంత్రి, ఉ మ్మడి నెల్లూరు జిల్లా వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా నారుమళ్లు దెబ్బతినడంతో రైతులకు తీవ్ర నష్టం ఏర్పడిం దన్నారు. మోంథా తుఫానులో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయకుండా కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. సర్వేపల్లి నియోజ కవర్గంలో 18 నెలల కాలంలో సోమిరెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. సోమిరెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతూ, ప్రజలు, రైతుల సంక్షేమం గురించి ఆలోచన చేయడం లేదన్నారు. సోమిరెడ్డి థర్మల్ విద్యుత్ కేంద్రాల నుండి బూడిద తరలించే బంకర్ల నుండి 300 రూపాయలు దారిదోపిడి చేస్తూ, పామాయిల్ అసోసియేషన్ పేరిట వసూళ్లకు పాల్పడుతూ, ఎక్కడపడితే అక్కడ గ్రావెల్ త్రవ్వుకొని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నాడని తెలి పారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వరదల వల్ల నష్టపోయిన రైతులకు సబ్సిడీ విత్తనాలతో పాటు, అన్ని విధాలా సహాయ సహకారాలు అందించామన్నారు. రైతులకు జరిగిన నష్టంపై అంచనాలు తయారు చేసి, వెంటనే నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతులతో కలిసి పోరాటం చేస్తుందన్నారు. మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లూరు శివప్రసాద్, సర్పంచ్ సన్నారెడ్డి హారతి, సన్నారెడ్డి దయాకర్, పాముల శీనయ్య, స్థానిక వైసిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానిక రెడ్‌క్రాస్ సహాయం

కావలి,డిసెంబర్ 5 ప్రభాతవార్త : అల్లూరు మండలం సింగపేట చెలిక సంఘానికి చెందిన ఏకుల చినచెంచయ్య వెంకమ్మ దంపతల ఇళ్ళు ఇటీవల అగ్నిప్రమాదానికి గురైందని అసోసియేషన్ ఫర్ ది రూరల్ డెవలప్‌మెంటు(ఏఆర్‌డి) సంస్థ వ్యవస్తాపకులు బషీర్ సూచన మేరకు వారికి రెడ్‌క్రాస్ తక్షణం సాయం శుక్రవారం అందజేయడం జరిగింది. నూతన దుస్తు లు, దుప్పట్లు, వంటపాత్రల సెట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ విపత్తు కన్వనర్ జనగర్ల మనోహర్, రెడ్‌క్రాస్ బాధ్యులు, డి.రవిప్రకాస్, హరినారపరెడ్డి, బెజవాడ, ప్రసన్నకుమార్, పులగం ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

జీవితాన్ని మార్చగలిగే విలువైన ఆస్తి విద్య మాత్రమే

సైదాపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త : విద్యార్థులకు విద్య అనేది జీవితాన్ని మార్చగలిగే విలువైన ఆస్తి అని ఎంఈఒ-2 సుప్రియ తెలిపారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సందర్భంగా మండల పరిధిలోని మలిచేడు, కలిచే డు, తుమ్మలతలుపూరు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యా యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రియ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యా లను సాధించేందుకు క్రమశిక్షణ, శ్రద్ధ పట్టుదలతో చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీఆర్ఏ వెల్ఫేర్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా మచ్చల అంకయ్య

సైదాపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త : ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా సైదాపురం మండలం మర్లపూడి గ్రామానికి చెందిన మచ్చల అంకయ్యను రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్యలు ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అంకయ్యకు వీఆర్ఏలు పలువురు అభినందనలు తెలియజేశారు. రెవెన్యూ శాఖలో పని చేసే గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలపై అవగాహన కలిగి ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుంచి వచ్చే జీవోలను అవగతం చేసుకుంటూ చైతన్యంతో వీఆర్ఏల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని మచ్చల అంకయ్య తెలిపారు.

నీట మునిగిన ప్రాంతాలు పరిశీలన

సైదాపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త : దిత్వా తుఫాన్ తో కురిసిన వర్షాలకు నీటి మునిగిన లోతట్టు ప్రాంతాలను తహ సీల్దార్ ఎం.సుభద్ర శుక్రవారం పరిశీలి ంచారు. ఈ సందర్భంగా సైదాపురంలోని బాలత్రిపుర సుందరి ఆలయం ప్రాంతంలో ఉన్న ఇళ్లల్లోకి నీరు చేరడంతో ఆ ప్రాం తాన్ని ఆమె పరిశీలించారు. తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి తగు సూచనలు అందించారు.

కూటమి ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి పెద్ద పీఠ

రాపూరు,డిసెంబరు05ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌ల ఆలోచనలతో రాష్ట్రంలో విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు పెద్ద పీఠ వేస్తున్నట్లు రాపూరు మండల యువనేత, స్వర్గీయ రాపూ రు మండల ప్రజా పరిషత్ ఆధ్యక్షులు చెన్ను బాలకృ ష్ణా రెడ్డి తనయుడు, మండల తెలుగు దేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాపూరులోని సివికె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన తల్లితండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గోని విద్యార్థులు వారి తల్లితండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యా ర్థులకు కావలసిన అన్ని సౌకర్యాలను పాఠ శాలలు, కళాశాలలుప్రారంభానికి ముందే కల్పించినట్లు తెలిపారు. విద్యా ర్థులకు అవసరమైన పుస్తకా

ఘనంగా మెగా పేరెంట్స్,టీచర్స్ సమ్మేళనం

కలువాయి డిసెంబర్ 5 ప్రభాతవార్త మెగా పేరెంట్స్ టీచర్స్ సమ్మేళనం మండలంలోని తెలుగురాయిపురం ఎస్సి పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు జి.వి మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తల్లి దండ్రులు ఉపాధ్యాయులు దీవెనలతో విద్యార్థులు, విద్యాభివృద్ధిని సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మురళీ కృష్ణ కోరారు. ప్రభుత్వ పాఠశాలలో తల్లికి వందనం డొక్కా సీతమ్మ మధ్యహ్న బోజనం,సమదుస్తులు, పాఠ్యపుస్తకాలు అన్ని వసతులను కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్వి కృష్ణారెడ్డి, డి.వినోద్,టిడిపినాయకులు రామనారాయణరెడ్డి,సచివాలయ సిబ్బంది, విద్యాకమిటి చైర్మన్ అమృత, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపిడిఓగా శ్యామ్‌సుందర్ బాధ్యతలు

కొడవలూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :మండల జిఎస్‌డబ్ల్యుఎస్‌డిప్యూటి ఎంపిడిఓగా శ్యామసుందర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయితీల సంబంధించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు గ్రామాల్లో ఏదైనా సమస్యఉంటే స్వచ్ఛందంగా తెలపండి చర్యలుచేపడతామన్నారు. అనంతరం స్థానిక ఎంపిడిఓ వెంకట సుబ్బారావు నూతన డిప్యూటి ఎంపిడిఓకు సాలవాలతో సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాంప్రసాద్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు హరీష్, కిరణ్, యల్లాయపాలెం, గండవరం కార్యదర్శులు మాటూర్ది, బ్రహ్మానందరెడ్డి, సిబ్బంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సర్పంచ్ దాతృత్వం

కొడవలూరు,డిసెంబర్ 5 ప్రభాతవార్త :పాఠశాల అభివృద్ధి చెందితే విద్యార్థులకు మౌలిక సదుపాయాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధికి చేయూత అందించడం జరుగుతుందని పెమ్మారెడ్డి పాలెం సర్పంచ్ నవీన్ పేర్కొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. అనంతరం పెమ్మారెడ్డిపాలెం, పాఠశాలకు అవసరమైన ఫర్నీచర్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోదూరు విజయకుమార్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్

సంగం డిసెంబర్ 5 ప్రభాతవార్త సంగం గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ జరిగింది. బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో బాల్యవివాహాలకు వ్యతిరేఖంగా ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం నేరం బాల్య వివాహాలు బాలికల విద్య రక్షణ ఆరోగ్యంఅభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది. బాలలవిద్య భద్రత కోసం నాగళాన్నివినిపిస్తాను, బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇస్తానుఅని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ,ఐసిడిఎస్ సిడిపిఒ సునీలత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆర్ రమాదేవి, కిషోర బాలికలు వారి తల్లిదండ్రులు అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ డే

బిట్రగుంట డిసెంబర్ 5 ప్రభాతవార్త బోగోలు మండలం విశ్వనాథరావుపేట జిల్లా పరిషత్ బాలుర బాలికలఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్‌డే నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ గండూరు మంజుల, కావలి ఏఎంసి డైరెక్టర్ ఎల్ సుదీర్ బాబు పాల్గొన్నారు ఏఏఎంసి డైరెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు మెగా పేరెంట్స్ డే ప్రతి ఏడాది నిర్వహించడం హర్షింత తగ్గ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశం తమ పిల్లలు పాఠశాలల్లో ఏ విధంగా చదువుతున్నారు వారు క్రమశిక్షణతో ఉపాధ్యా యులతో ఎలా ప్రవర్తిస్తున్నారు తెలుసుకోవచ్చన్నారు అనంతరం పాఠశాలల్లో మొక్కలునాటారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు నీరజ,గంగాధర్ పేరెంట్స్ కమిటీసభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, డిసెంబరు 5 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరి అన్నారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్-టీచర్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రావీణ్యం పొంది శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు బోధన అందిస్తున్నామని, ఆత్మ రక్షణ కోసం విద్యార్థులకు కరాటే కూడా నేర్పిస్తున్నామన్నారు. ఇవే కాకుండా బలవర్ధకమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ఇటువంటి మంచి అవకాశం కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలన్నారు.పాఠశాల పూర్వ విద్యార్థి గాదిరాజు అశోక్‌కుమార్, ఉపాధ్యాయులు పలు సూచనలు చేశారు. అనంతరం తల్లిదండ్రులకు మధ్యాహ్న భోజన పథకం రుచి చూపించారు.

విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి

కావలి,డిసెంబర్ 5 ప్రభాతవార్త :విలువలతో కూడిన విద్యను విదత్యార్థులు అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మండల అభివృద్ధి అదికారి చేవూరి శ్రీదేవి తెలిపారు. మండలంలోని సర్యాపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం హెచ్ఎం తోట వేంకటేశ్వర్లు అధ్యక్షతన 3.0 తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అత్మీయసమావేశం నిర్వహించారు. ఈ సమావేవేశానికి ముఖ్య అతిధిగా ఎంపిడిఓ శ్రీదేవి పాల్గొని ప్రసంగించారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని 10వ తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలను అనుసరించి పరీక్షలకు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎంసి ఛైర్మెన్ మాధవరావు, సర్వయపాలెం ఎంపిటిసి జంపాని శ్రీనివాసులు, పిహెచ్‌సి డాక్టర్ డిపాడిప్యారెడ్డి, పంచాయితీ సెక్రటరీ రామకృష్ణా, వేల్పేర్ అసిస్టెంట్ రామిరెడ్డి ఎస్ఎంసి మెంబర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతియ రహదారిపై నీటిని తోలగింపు పరిశీలించిన యంపీడీఓ

రాపూరు,డిసెంబరు5ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులోని స్టేట్ బ్యాంకు ఎదురుగా జాతియ రహదారిపై డ్రైనేజి పోంగి ప్రవహిస్తున్న నీటిని తోలగించే కార్యక్రమాన్ని యంపీడీఓ మారెళ్ళ బవాని,పంచాయితీ కార్యదర్శి అట్ల కవితతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జెసిబి సహాయంతో డ్రైనేజిలోకి నీరు వెల్లేలా డ్రైనేజిపై వున్న బండ రాళ్ళనుతోలగించారు. డ్రైనేజిలో పెద్దఎత్తున ప్లాస్టిక్ వ్యర్థలు పేరుకోని పోయి నీటి ప్రవాహానికి అడ్డుగా వుండటంతో నీరు రోడ్డుపైకి ప్రవహించినట్లు ఆధికారులు గుర్తించారు. పట్టణంలోని దుకాణదారులు నిర్లక్ష్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను వారి ఇష్ట ప్రకారం రోడ్డుపై వేయడంతో అవి వానకు కొట్టుకోని డ్రైనేజిలో అడ్డుపడి నీటి ప్రవహానికి అంతరాయం ఏర్పడినట్లు చెప్పారు. ఈ విధంగా రోడ్డుపై ప్లాస్టిక్ వ్యర్థాలను వేసే దుకాణాలకు నోటీసులు జారీ చేయనున్నట్లు ఆమె తెలిపారు.

పెంచలయ్య హత్యపై ప్రభుత్వం స్పందించాలని ఆర్‌పిఐ పార్టీ డిమాండ్

నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త : కామ్రేడ్ పెంచలయ్య గంజాయికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తుంటే గంజాయి మూకలు చేతిలో అతి దారుణంగా హత్యగావించబడ్డాడని ఆర్‌పిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు ఆవేదన వ్యక్తపరిచారు. కామ్రేడ్ పెంచలయ్య హత్యపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని గాందీబొమ్మ జిల్లా పార్టీ కార్యాలయం నందు పత్రికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాబు మాటాడుతూ కామ్రేడ్ పెంచలయ్య ప్రభుత్వానికి చెదనదపేరు రాకుండా బహుజనులు గంజాయి బారినపడకుండా ప్రభుత్వానికి అనుకూలంగా మంచిపేరుతెచ్చే క్రమంలో గంజాయి మూకల చేతిలో హతమ య్యారని తెలిపారు. చిట్టేటి శ్రీనివాసులు, కొప్పల ప్రమీల, మైనార్టీ అధ్యక్షురాలు షేక్ ఆర్థికబేగం, మస్తాన్‌రెడ్డి, సిహెచ్ అనితమ్మ, రాధమ్మ, నరసమ్మ, సురేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టావు రంగారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

కోవూరు, డిసెంబరు 5 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని ఎంపీపీ టి. పార్వతి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్-టీచర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యాశాఖలో పూరి స్థాయిలో మార్కులు వచ్చాయన్నారు. గతంలో మధ్యాహ్నభోజన పథకం బియ్యం సక్రమంగాలేక అనేక మంది విద్యార్థులు తినేవారు కాదని, ప్రస్తుతం నాణ్యమైన సన్నబియ్యం అందించడంతో విద్యార్థులు ఎక్కువగా భోజనం తింటున్నారన్నారు. సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే చదవే కీలకమని, ప్రతి విద్యార్థి చదువుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని పర్వీన్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలి

కోవూరు, డిసెంబరు 5 ప్రభాతవార్త : ప్రస్తుతం వ్యవసాయం సాగు చేసే రైతులు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని మండల ఇన్‌చార్జి వ్యవసాయాధికారిణి మేరీ కమల అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు, జమ్మిపాలెం గ్రామాల్లో ఉన్న నారుమడులు, నాట్ల కార్యక్రమాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు మండలంలో 46 హెక్టార్ల నారుమడులు, 126 హెక్టార్ల వరి నాట్లు నీటిలో మునిగి ఉన్నాయన్నారు. రైతులు నీటిని తీసివేయడం ద్వారా పొలాలు దెబ్బతినే అవకాశం తగ్గుతుందన్నారు. నీటిలో మునిగిన పొలాలకు కార్బండిజం ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని, తద్వారా తెగుళ్లు నివారంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.

చెరువును పరిశీలించిన ఇరిగేషన్ డీఈ

కోవూరు, డిసెంబరు 5 ప్రభాతవార్త : కోవూరులోని చెరువును శుక్రవారం ఇరిగేషన్ డీఈ పెంచలయ్య నిశిత పరిశీలన చేపట్టారు. ప్రస్తుతం చెరువు నీటితో నిండుకుండలా ఉంది.ఎక్కడైనా కట్టతెగే అవకాశం ఉందనేఆలోచనతో పలు ప్రాంతాలను ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులుతో నిశిత పరిశీలన చేపట్టారు. ఎక్కడైనా చెరువు కట్ట బలహీనంగా ఉంటే తమదృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

కోవూరు, డిసెంబరు 5 ప్రభాతవార్త :సచివాలయ ఉద్యోగులు వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన సచివాలయ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించి శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్‌డబ్ల్యూ డిప్యూటీ ఎంపీడీవో సురేష్, పీ-4 ఉద్యోగులు ఉన్నారు.

ప్రమాదంలో మృతి చెందిన బెల్దరి దినసరి కూలి ఇబ్రహీం

పోతిరెడ్డి పాలెం నేషనల్ హైవేపై మరో ఘోర రోడ్డు ప్రమాదం

మరో కుటుంబంలో కన్నించని వెలుగు.. పోలీసులు నిరక్ష ్యంపై స్థానికుల ఆగ్రహం

కోవూరు, డిసెంబరు 5, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డి పాలెం-చంద్రశేఖరపురం గిరిజనకాలనీ వద్ద నేషనల్ హైవేపై మంగళవారం తెల్లవారుజామున జరిగిన భయానక రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అదే రోడ్డుపై నిత్యం జరిగే ప్రమాదాలపై పోలీసులు కనీస పట్టించుకోకపోవడంతో స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల కథనం మేరకు శుక్రవారం ఉదయం సుమారు ఐదు గంటల సమయంలో రేబాల నుంచి బయలుదేరి బేల్దారి నెల్లూరు పనికి వెళ్లుతున్న ఎస్.కే. ఇబ్రహీం (45) అక్కడ ఉన్న ఇసుక రీచ్ వద్ద నుంచి తిరిగే టిప్పర్లు, లారీల రద్దీని దాటుకుంటూ వస్తుండగా దురదృష్టవశాత్తు వెనుక నుంచి చోటుచేసుకుంది. అధిక వేగంతో వచ్చిన లారీ వెనుక నుంచి వచ్చి ఇబ్రహీంను ఢీకొట్టింది. తీవ్రగాయలతో ఇబ్రహీం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఘటనా స్థలాన్ని చూసిన స్థానికులు వేదనతో నిలబడలేకపోయారు. ఇసుక రీచ్ నుంచి తిరిగే భారీ వాహనాలు రాత్రివేళల్లో, తెల్లవారుజామున ఎలాంటి నియంత్రణ లేకుండా దూసుకెళ్తుంటాయని, ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయినా పోలీసులు, రహదారి శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదాలు తగ్గించేందుకు స్పీడ్ కంట్రోల్, సిగ్నల్స్, హెచ్చరిక బోర్డులు, గస్తీ బలగాలు ఏపీ ఏర్పాటు చేయకపోవడమే నిరక్ష ్యమని వారు విమర్శించారు. సమాచారం అందుకున్న కోవూరు యస్ ఐ ముత్యాలరావు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలనలు నిర్వహించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కోవూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇబ్రహీం మృతిచెందిన వార్త తెలిసిన కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. మృతుడి ఇంటి వద్ద విలపించిన వారి ఆర్తనాదాలు హృదయ విదారకంగా మారాయి.ప్రమాదాల కథ ఇక్కడితో ముగియాలి.. పోలీసులు, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. లారీ రీచ్ మార్గాన్ని మార్చాలి లేకపోతే ఇలాంటి ఘటనలు కొనసాగుతూనే ఉంటాయి.ఈ విషాదకర ప్రమా దంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు .

టీబీ వ్యాధి నిర్మూలనకు వైద్యులు పూర్తిస్థాయిలో సహకరించాలీ

కోవూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త. టీబీ వ్యాధి నిర్మూలనకు వైద్యులు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా. ఎయిడ్స్ టిబి నివారణాధికారి డాక్టర్ భాదరవల్లి తెలిపారు కోవూరు లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం అయినా ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ఎల్సిడిసి కార్యక్రమం 94 శాతం పూర్తి అయిందని మిగిలిన ఆరు శాతం కూడా పూర్తి చేసేలాఆరోగ్య సిబ్బంది తగు చొరవ తీసుకోవాలన్నారు సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న ల్యాబ్ లలో రక్త పరీక్ష .స్పటం పరీక్షల శాతాన్ని పెంచాలన్నారు గైనకాలజిస్టులు కూడా గర్భవతులకు స్కూటం పరీక్ష తప్పక నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు అదేవిధంగా 60 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి కూడా ఎక్సే తప్పక తీయాలన్నారు షుగర్ వ్యాధిగ్రస్తులకు కూడా ప్రతి ఆరు నెలలకు ఒకసారి స్పటం పరీక్ష నిర్వహించాలన్నారు హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు కూడా ఈ పరీక్ష చేపట్టాలన్నారు ప్రధానంగా ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ప్రతి వారం గిరిజన కాలనీలో సమావేశాలు ఏర్పాటు చేసి వారిలో టీబీ వ్యాధి పట్ల అవగాహన కల్పించేలా చొరవ తీసుకోవాలన్నారు అంతకుముందు సచివాలయం మూడులో ఆరోగ్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ లీలావతి వైద్యులు డాక్టర్ సలావుద్దీన్ డాక్టర్ వంశీకృష్ణ డాక్టర్ కౌశిక్ పీజీ విద్యార్థులు ఉన్నారు

విద్యతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

అల్లూరు,డిసెంబర్5 ప్రభాతవార్త :విద్యార్థులకు విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. నార్త్ మోపూర్ జడ్పిహైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన విద్యార్తుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంకు ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలను ఆదిరోహించవచ్చునని తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, ఉపాధ్యాయులు భవిష్యత్తును ఇస్తారని కొనియాడారు. విద్యాశాఖా మంత్రి నారాలోకేష్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు. స్కూల్‌కు రూ.5లక్షల సొంత నిధులను కేటాయించారు. ఈ కార్యక్ర మంలో అదికారులు లక్ష్మీనారాయణ, ఉమామహేశ్వర్‌రావు, ఎంపిడిఓ రజనీకాంత్, పలగాటి శ్రీనివా సులురెడ్డి, మేడా క్రిష్ణారెడ్డి, నిరంజన్‌రెడ్డి, బండి శ్రీనవాసులురెడ్డి, ఏలూరు సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఆర్.క్రిష్ణ య్యచైతన్య రుద్రయ్య, కార్తీక్, శర్మ స్కూల్ విద్యార్తులు పాల్గొన్నారు.

చెరువుకు నీరు వదులుటపై ఆందోళన

కలువాయి డిసెంబర్ 5 ప్రభాతవార్త కలువాయిలో రబీసీజన్‌కు సంబందించి సాగు చేసేందుకు ఏర్పాటు చేసిన నారుమడులలో దిత్వా తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కుసిని నేపద్యంలో ఇప్పటికే నీరు అధికంగా వచ్చి చేరడం వల్ల రైతులు లబోదిబో మంటున్నారు. పైతట్టు ప్రాంతాలలో నీరు అధికంగా రావడం వల్ల నీటిని పెన్నానదికి తరలించే క్రమంలో తెలుగుగంగ నుండి కలువాయి చెరువుకి నీటిని వదిలేందుకు సంబందిత అధికారులు శుక్రవారం సన్నాహాలు చేశారు. ఈక్రమంలో అక్కడికి వచ్చిన రైతులు నీటిని వదలడం వల్ల ఇప్పటికే చెరువు అలుగులా పారుతుందని మరింత ఉదృతంగా నీరు రావడంతో పొల్లాలోని పెట్టి పెట్టుబడులు పైన ఆశ వదులు కోవడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

మృతి చెందిన లైన్‌మెన్ కుటుంబాన్ని పరామర్శించిన కాకర్ల

సీతారామపురం డిసెంబర్ 5 ప్రభాతవార్త విద్యుత్‌శాఖలో జూనియర్ లైన్‌మెన్ గా విధులు నిర్వహిస్తు ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సీతారామపురం మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామానికి చెందిన మహిమలూరు వెంకటేష్‌కుటుంబాన్ని శుక్రవారం ఉదయగిరి శాసనస భ్యులు కాకర్ల సురేష్ పరామర్శించిరు .మృతుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మృతుడు తండ్రి మహి మలూరు రమణయ్యను ఓదార్చి ధైర్యం చెప్పారు.చిన్నవ యస్సులోనే జూనియర్ లైన్‌మెన్ గుండెపోటుతో మరణించడం తీవ్ర బాధను కలిగించిందని భగవంతుడు మృతడు కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలి కోరుతు వారి కుటుంబ పట్ల ప్రగాఢసానుభూతిని తెలిపారు.ప్రభుత్వం తరపున మృతుని కుటుంబానికి అం దగా ఉంటామని అన్నారు.ఈకార్యక్రమంలో సొసైటీ అద్యక్షులు సోమనబోయిన రాజశేకర్,ఉదయగిరి టిడిపి మండల కన్వీనర్ చింతనబోయిన బైఅన్న,టిడిపి మాజీ కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు, పబ్బులేటిపల్లి సర్పంచ్ మద్దినేని ఆదెయ్య, సింగాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపీణి

బుచ్చి డిసెంబర్ 5 ప్రభాతవార్త భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారత ప్రధాన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలని,ప్రతి నిరుపేద కుటుంబానికి గ్యాస్ ఉండాలని భారతదేశంలో ఉజ్వల పథకంలో ఉచిత గ్యాస్ కనక్షన్లు పంపీణి చేయడం జరుగుతుంది. బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ అద్యక్షులు రామిశెట్టి కళ్యాణ్‌కుమార్ ఆద్వర్యంలో అర్బన్ ఏరియాలోని రామచంద్రాపురంలో మహిళలకు ఉజ్వల పథకంలో ఉచితంలో గ్యాస్ కనక్షన్ పంపీణి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు కాసా శ్రీనివాసులు, బుచ్చిరెడ్డిపాళెం అర్బన్‌లోని తెలుగుదేశం పార్టీ 10 వవార్డు ఇన్‌చార్జి చలంచర్ల సునీల్‌కుమార్, భారతీయ జనతా అర్బన్ ప్రధాన కార్యదర్శి స్థానికులు గోలి సురేంద్ర, నాయకులు ఎరగల కోటయ్య, ఎరగల మల్లికార్జున, రవిచంద్ర, హజరత్,రమేష్, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

నెల్లూరు సిటీ, డిసెంబర్ 5, ప్రభాతవార్త జిల్లాలో జరుగుతున్న ఐదవ జిల్లా మహాస భలను జయప్రదం చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ కోరారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల సమస్యలపై 2002 ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పారంభ మైన ఆవాజ్ (మైనారిటీ డెవలప్మెంట్ ఫోరం) అభివృద్ధి, భద్రత, లౌకికత్వం మూడు అంశాలు పనిచేస్తుందన్నారు. గత 23 సంవత్సరాల నుంచి నెల్లూరు జిల్లా లో పనిచేస్తుందన్నారు. వక్ఫ్ భూముల అంశంపై, మహమ్మద్‌లకు బిసిఇ సర్టిఫికెట్ల సమస్య పై, మైనారిటీ సబ్సిడీ లోన్ల విషయంపై, మైనారిటీలకు తగిన బడ్జెట్ కేటాయింపుల, జిల్లాలో మైనారిటీ గురుకుల పాఠశాల, షాదీ మంజిల్లు అంశాలపై ఏప్రభుత్వం ఉన్నప్పటికి రాజీలేని పోరాటలు చేశామన్నారు. జాతీయ స్థాయిలో వచ్చే సమస్యలపై మీద కుల, మతాలకు అతీతంగా అందరిని కలుపుకుని పోరాటాలు చేస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో గతమూడు సంవత్సరాలు కార్యక్రమాలపై సమీక్ష రాబోవు కాలంలో చేయవలసిన పోరాటాలపై 7వ తేదీ ఆదివారం నగరంలోని 54వ డివిజన్లో భగత్ సింగ్ కాలనీ వద్ద ఉన్న టిడ్కో అపార్ట్మెంట్లలో ఉన్న కమ్యూనిటీ హాల్ నందు జిల్లా మహాసభ జరుగుతుందన్నారు. జిల్లా మహాసభలో భాగంగా ఉదయం 10 గంటలకు వెంకటేశ్వర వద్ద నుంచి ర్యాలీ ఉంటుందని అందరూ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఆవాజ్ జిల్లా కోశాధికారి షేక్ చాన్ బాషా, జిల్లా కమిటీ సభ్యులు షేక్ చాన్ బాషా,షేక్ రియాజ్, సయ్యద్ రఫూఫ్, షేక్ చాన్ బాషా, షేక్ ఫయాజ్ పాల

నీట మునిగిన వరినారు మడులు పరిశీలన

సైదాపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త దిత్వాతు ఫాన్ కారణంగా కురిసన భారీ వర్షాలకు సైదాపురం మండలంలో నీటమునిగిన వరి నారుమడులను మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి రైతులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దిత్వా తుఫాన్ వల్ల సైదాపురం మండలం లోని తురిమెర్ల, సైదాపురం, గిద్దలూరు, కలిచేడు, తుమ్ములతలుపూరు గ్రామాల్లో సుమారు 10హెక్టార్లు వరినారు మడులు నీట మునగడం జరిగిందని తెలిపారు. రైతులు వెంటనే నీటిని తొలగింపు చేసినట్లయితే నారుమడులు పూర్వ స్థితికి వచ్చేస్తుందని అన్నారు. పూర్తిగా దెబ్బతిని కుళ్ళిపోయిన వరి నారు మడులు ఉంటే ప్రభుత్వం రాయితీపై ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆమెతో పాటు రైతులు, వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

రక్తదానాన్ని ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలి



కోవూరు, డిసెంబరు 5 ప్రభాత వార్త : రక్తదానం చేయడం అంటే మరొకరికి ప్రాణదానంతో సమానమని, దీనిని ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఉద్యోగులు, సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వ హించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రక్తదానం ద్వారా సామాజిక బాధ్యతను చాటుకుందన్నారు. రోడ్డు ప్రమాదాలు అత్యవసర ఆపరేషన్లు, కాన్పుల సమయాల్లో రక్తం అత్యవసరం అన్నారు. ఒక యూనిట్ రక్తంతో ముగ్గురు ప్రాణాలను కాపాడవ చ్చున్నారు. రెడ్‌క్రాస్ లాంటి స్వచ్ఛంద సంస్థలు రక్తదానంపై ప్రజ ల్లో ఉన్న అపోహలు తొలగించేలా మరింత దృష్టి పెట్టాలన్నారు. ఆమె హెచ్ డీఎఫ్‌సీ బ్యాంక్ ఉద్యోగులను అభి నం దించారు.రెడ్‌క్రాస్ ఉద్యోగులతో పాటు హెచ్‌డీఎఫ్‌సీబ్యాంక్ మేనేజ ర్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఖాతాదారులు, బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

పిల్లలను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులదే కీలకపాత్ర

కొడవలూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వ పాలనలో మంత్రిలోకేష్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు, తరగతికి టీచర్ విదానం, నాణ్య మైన సన్నబియ్యం దొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పతనకం,సర్వేపల్లి రాధాకృష్ణ పేరిట కట్స్, యూ నిఫామ్స్ అందజేసి ఆదర్శప్రాయంగా నిలిచారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొ న్నారు. కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం జడ్పి హైస్కూల్‌లో మెగా పేరంట్స్ టీచర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రావడంతో విద్యార్తిని, విద్యార్థులు ఆత్మీయ స్వాగతం పలికారు. హైస్కూల్ ఆవరణంలో గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన ఆమె తరగతి గదులలోనికి వెళ్ళి విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యావ్యవస్థ పనితీరు మెరుగు పడాలంటే తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయం ఉండాలన్నారు. తల్లిదండ్రుల ఉపాధ్యాయులు, విద్యార్థులలను ఒకే వేధికపై తీసుకొచ్చేలా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి లోకేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాజుపాలెం హైస్కూల్‌లో అత్యవసర మౌలిక సదుపాయాల కల్పనకై విఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా 15లక్షల రుపాయలు విరాళాన్ని ప్రకటించారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మెన్, రిటైర్డు ఐఏఎస్ అధికారి పివి.కృష్ణయ్య రాజుపాలెం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్తేనని పాఠశాల అభివృద్ధికి ఆయన వంతు సహకారం 300కు పైగా విద్యార్థిని, విద్యార్థులు విద్యానబ్యసించే ఈ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు పిల్లల కోసం కొంచెం సమయం వెచ్చించి వారి బాగోగోలు తెలుసుకొవడంలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని అధ్యాపకులను కోరారు.అనంతరం విద్యార్తులు రూపొందించిన వివిధ కళానృత్యాలను, సాంస్కృతిక, ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించిపోయారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, కె.స్పూర్తిరెడ్డి, ఎంపిడిఓ సుబ్బారావు, హైస్కూల్ హెడ్‌మాస్టర్ ఓబులేసు, ఎంఈఓ 1 వసంత కుమారి, ఎంఈఓ 2 అంకయ్య మండల ఇన్‌చార్జ్ ముంగమూరు శ్రీహరిరెడ్డి, మండల అధ్యక్షులు నాప వెంకటేశ్వర్లునాయుడు, కరకట మల్లికార్జున, తువ్వార ప్రవీణ్‌కుమార్, బండి కిరణ్‌కుమార్, కోవూరు వెంకీ నక్క రమణయ్య, వివిధశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం హయాంలో విద్యారంగానికి పెద్ద పీటహాస్పట్ డైరక్టర్

దొడ్లకోదండరామిరెడ్డి

బుచ్చి డిసెంబర్ 5 ప్రభాతవార్త కూటమి ప్రభుత్వం హయాంలో విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యారంగానికి పెద్ద పీట వేసినట్లు బుచ్చి హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండ రామిరెడ్డి ప్రశంసిం చారు. కోనేటిమిట్టలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్‌లో ముఖ్య అతిథి పాల్గొన్న సంద ర్భంగా ఆ యన విద్యార్థులకు తన సొంతనిధులతో నోట్‌బుక్స్ , చాక్‌లేట్లు,పెన్నులు తీసిఇచ్చారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏదైనా ముందు చూపుతో కార్యక్రమాలు నిర్వహి స్తారని ప్రశంసించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఇరువురు సహకారంతో పాఠశాలలు అభివృద్ధి చేయా లన్న ఆయన ఆలోచన చాలా గొప్పదని అన్నారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తన సొంత నిధులతో విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు.అనేక కార్య క్రమాలు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. తల్లిదండ్రులు కేవలం పిల్లల్ని పాఠశాలలకు పంపించడమే కా కుండా పిల్లల పట్ల కొంత శ్రద్ద తీసుకోవాలని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

వెంగారెడ్డిపాళెంలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్

సంగం డిసెంబర్ 5 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా తల్లిదండ్రుల ,ఉపాధ్యాయుల సమావే శంలో భాగంగా శుక్రవారం సంగం మండలం వెంగారెడ్డిపాళెంలోని ఎంపిపిఎస్ జిపిలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వ హించారు. సర్పంచ్,ఉపాధ్యాయులు తల్లిదండ్రుల తో విస్తృత చర్చ నిర్వహించారు. అనంతరం ఎఫ్ఎల్ఎస్,టిఎఆర్ఎల్ కిట్ల సందర్శన వేదిక వద్ద ముఖ్య అతిథి ప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ విద్యారంగంలో పెనుమార్పులు తీసుకొని వస్తున్నారని అన్నారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలో పాఠశాలలును అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల వద్ద రంగవల్లులు తీర్చిదిద్దారు.శుభదిన్ బోజన్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి చేతులు మీదుగా స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో బహుమతి ప్రధానం చేశారు. దొక్కా సీతమ్మ మధ్యహ్న బోజనం అందించడం జరిగింది.ప్రధానోపాధ్యాయులు రోజారమణి,టీచర్ ప్రసాద్, పిఎస్ ఉదయ్, వైస్‌ప్రెసిడెంట్ వెంకటరమణయ్య, సచివాలయసిబ్బంది,ఆదిశేషయ్య, బాబులు,స్వరూపా, సుజాత,జబీన్ అంగన్‌వాడీ వర్కర్ సుగుణమ్మ, ఆయా లక్ష్మీ,ఎఎన్ఎం రాజ మ్మ, ఆశావాణి, మీనాక్షి, అనిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంగం సబ్‌స్టేషన్‌ను సందర్శించినఆంధ్రప్రదేశ్

దక్షణ విద్యుత్ పంపీణి సంస్ద టెక్నికల్ డైరక్టర్ కె .గురువయ్య

సంగం డిసెంబర్ 5 ప్రభాతవార్త సంగం సబ్‌స్టేషన్‌ను ఆంధ్రప్రదేశ్ దక్షిణ విద్యుత్ పంపీణి వ్యవస్ద టెక్నికల్ డైరక్టర్ కె.గురవయ్య పరిశీలించారు. సబ్‌స్టేషన్ తనీఖి చేసి రికార్డులు పరిశీలించారు. సిబ్బంది పనితీరు గురించి అడగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేశారు. సిబ్బంది వినియోగదారులకు మంచి సేవలిం దిం చాలని అన్నారు. వినియోగదారుల మంచి పీడ్ బ్యాక్ వచ్చేలా సిబ్బంది పని చేయాలని సూచిం చారు. పిఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వినియోదారులకు మెరుగైన సేవలించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆర్డీఎస్ఎస్ పథకం గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల స్దాపనకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈకార్యక్రమంలో కోవూరు డిఇ రమేష్ చౌదరి,ఏడి సతీష్, సంగం ఏఇ మన్మదరావు సిబ్బంది ఉన్నారు.

కోటి సంతకాల సేకరణ కోవూరులో విజయవంతం

కోవూరు, డిసెంబరు 5 ప్రభాతవార్త :ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను నిరసిస్తూ నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమం కోవూరు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో విజయవంతం అయిందని వైసీపీ మండల అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలకు భయపడకుండా, జోరు వానను సైతం లెక్క చేయకుండా ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసిన కోవూరు నియోజకవర్గ వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు అభిమా నులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి ,మాజీమంత్రి వైసీపీ పీఏసీసభ్యుడు నల్లపరెడ్డిప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

14 నుంచి ఇంధన పరిరక్షణపై పోటీలు

– ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వ తరగతుల విద్యార్థులు పోటీలకు అర్హులు

– పేర్ల నమోదుకు వాట్సప్ నంబర్లు – ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి వెల్లడి

నెల్లూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త – వైద్యం ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇంధన పరిరక్షణ– ఆవశ్యకతపై వివిధ పోటీలను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా నెల 14వ తేదీన ఇంధన పరిరక్షణ అంశంపై వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద హోర్డింగ్‌లు ఏర్పాటు, కరపత్రాల పంపిణీ, 14-15వ తేదీల్లో తిరుపతిలో సైన్స్ ఎగ్జిబిషన్‌లో స్టాల్స్ ఏర్పాటు, 15న పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, వినియోగదారులు, విద్యుత్ సంస్థ అధికారులు/ సిబ్బందితో ర్యాలీ నిర్వహణ, 16న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 9.10వ తరగతుల విద్యార్థులకు ఇంధన పరిరక్షణ- ఆశ్యకత అంశంపై క్విజ్, వక్తృత్వపు పోటీల నిర్వహణ, 17న ఆధునిక సాంకేతికతతో స్మార్ట్ వీధి దీపాల నిర్వహణ, నీటి సరఫరా వ్యవస్థ అంశాలపై అవగాహన కల్పించేందుకు కళాశాలల విద్యార్థులకు వర్క్ షాప్స్ నిర్వహణ, వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులకు, మహిళలకు వర్క్ షాప్, వెబినార్ ద్వారా స్టార్ రేటెడ్ విద్యుత్ ఉపకరణాలు, వాటి ఉపయోగాలపై అవగామన, 19వ తేదీన గ్రామాణ వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు, ఆక్వా రైతులకు ఇంధన పరిరక్షణ, విద్యుత్, నీరు, ఇతర వనరుల సమర్థవంత వినియోగం, వ్యవసాయ పంపుసెట్ల నిర్వహణ అంశాలపై కళాజాతాలు, రైతు సంఘాలు, జన విజ్ఞాన వేదికల సహకారంతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఇంధన పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా తొలుత జిల్లాలోని దివిజనల్, సర్కిల్ స్థాయిల్లో నిర్వహించే క్విజ్, వక్తృత్వపు పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 16న తిరుపతి నుంచి ఆన్‌లైన్ద్వారా ఫైనల్‌రౌండ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, విజేతలకు ఈనెల 20వ తేదీన బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు.

వాట్సప్ ద్వారా పేర్ల నమోదుఃఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌లో ఇంధన పరిరక్షణ– ఆవశ్యకత అంశంపై స్టాల్స్ ఏర్పాటు పోటీల్లో పాల్గొనేందుకు వీలుగా తమ పేరు, చిరునామా, మొబైల్ నంబర్– ఈ మెయిల్ తదితర వివరాలను వాట్సప్ నంబరు 8712480430 ద్వారా డిసెంబర్ 10వ తేదీ సాయంత్రం 5 గంటల్లోనూ అదే అంశంపై సృజనాత్మక ఆలోచనలతో తెలుగు లేదా ఇంగ్లీష్ భాషాల్లో 2 నిమిషాల నిడివిగల షార్ట్ వీడియోస్‌ను వాట్సప్ నంబరు 8712480431 ద్వారా డిసెంబర్ 16వ తేదీ సాయంత్రం 5గంటల్లోగా పంపించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అధునాత హంగులతో భవానీ స్వీట్స్

బుచ్చి డిసెంబర్ 5 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం పట్టణం చెన్నూరు రోడ్డులోని శేఖర్‌రెడ్డి హాస్పటల్ ఎదురుగా భవానీ స్వీట్స్ అండ్ బేకరి షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా చోళం వెంకయ్య మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెంలో మొట్టమొ ద టి మిఠాయి అంగడి మాతాతలు, మాతండ్రి పెట్టారని ఆయన తెలిపారు. స్వీట్స్ తయారిలో తమకంటు ఒక గుర్తింపు ఉందని అన్నారు. మారుతున్న రుచులకు అణగుణంగా తయారు చేయడమే మాప్రత్యేకత అని చెప్పారు. భవానీ స్వీట్స్ అధినేత నారాయణ,తేజా పాల్గోన్నారు.

కలెక్టరేట్ ఎదుట వీఆర్ఏలు ధర్నా

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 5, ప్రభాతవార్త గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (వీఆర్ఏ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీఆర్ఏలకు కనీస వేతనం 26000 ఇవ్వాలని, నామినేలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించాలని, అర్హులైన వారికి ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం డిఆర్ఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కే. పెంచల నరసయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లచ్చయ్య, ఓబులేసు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో సుదీర్ఘకాలం నుండి చాలా తక్కువ వేతనాలతో వీఆర్ఏలు పనిచేస్తున్నారు. వీఆర్ఏ లో పార్ట్ టైం ఉద్యోగులైన రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్నారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి ఒక్క రూపాయి కూడా వేతనం పెంచలేదు. గత 17 నెలలుగా వీఆర్ఏల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, జీతాలు పెంచాలని, అర్హులైన వారికి ప్రమోషన్స్ ఇవ్వాలని, ప్రభుత్వానికి వినతులు అందజేస్తున్న ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదు. పక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పే స్కేలు అమలు చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీఆర్వో, అటెండర్, రికార్డ్ అసిస్టెంట్, నైట్ వాచ్మెన్ పోస్టులను వీఆర్ఏల చేత భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల సంఘం నాయకులు ఫరీదు, భాస్కర్, చిరంజీవి, పెంచలయ్య, మస్తాను, పద్మ, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ బాబు సంస్కరణలకు ప్రజా ఆదరణ సోమిరెడ్డి

తోటపల్లి గూడూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త తోటపల్లి గూడూరు పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి బిడ్డ స్కూలుకు రావడం, ముఖ్యంగా గిరిజన చిన్నారుల్లో డ్రాపవుట్లను తగ్గించడం అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. విద్యాశాఖలో లోకేష్ బాబు తెస్తున్న సమూల మార్పులు విద్యారంగానికి నూతన దిశ చూపుతున్నాయని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యామిత్ర కిట్లు, దొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకం అమలు అవుతుండటం విద్యా వ్యవస్థలో విలువలు పెంచుతున్నాయని పేర్కొన్నారు. పీటీఎంలో తల్లిదండ్రులు తల్లికి వందనం పథకం పట్ల సంతోషం వ్యక్తం చేయగా, లబ్ధి అందని వారికి త్వరలో జమ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. జూనియర్ కళాశాలకు అదనపు గదులు, హైస్కూలుకు అవసరమైన సదుపాయాలు త్వరలో అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో 22,149 మంది విద్యార్థులకు రూ.6.15 కోట్ల విలువైన విద్యామిత్ర కిట్లు, 32,606 తల్లుల ఖాతాల్లో రూ.42.38 కోట్లు జమ చేసినట్లు వివరించారు. ఛైర్మన్ డాక్టర్ జెడ్. శివప్రసాద్ మాట్లాడుతూ పిల్లలకు పోషకాహారం, క్రీడలు, పరిశుభ్రత అలవాట్లు చాలా ముఖ్యం అని, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని చెప్పారు. డ్రగ్ మాఫియా ప్రభావం నుంచి చిన్నారులను కాపాడేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కలువాయిని నెల్లూరులోనే ఉంచాలంటు అయ్యప్పల నిరసన

కలువాయి డిసెంబర్ 5 ప్రభాతవార్త కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని అదే విధంగా ఆత్మకూరు డివిజన్‌లో ఉన్న కలువాయిని గూడూరు డివిజన్‌లో చేర్చేందుకు ప్రభుత్వం నుండి వెలువడిన గెజిట్ని వ్యతిరేఖిస్తు శుక్రవారం వెంకటరెడ్డిపల్లి హైవే కూడలినందు పెద్దఎత్తున కలువాయి మండలానికి చెందిన అయ్యప్ప స్వాములు నిరసనలు తెలియజేస్తు నినాదాలుచేశారు. ఈకార్యక్రమం చేపట్టడం వల్ల హైవే ట్రాఫిక్ స్తంబించింది. ప్రభుత్వం నుండి వెలువడిన గెజిట్ వలన మండల ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందని వారు తెలియజేస్తు ఆందోలన చేపట్టారు.ఆయ్యప్ప స్వాములతోపాటు అక్కడి వచ్చిన రైతులు వ్యాపారస్తులు నినాదాలు చేశారు.

37మందికి సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

కావలి,డిసెంబర్ 5 ప్రభాతవార్త : నియోజకవర్గంలో వివిధ వ్యాదుల చికిత్సల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను ఆదుకునేందుకు సిఎం సహాయనిధి ద్వారా బారీస్తాయిలో సాయం అందిస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో 37మంది లబిదారులకు 26,18395రుపాయలు విలువ కలిగిన సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యేచే అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి వచ్చిన 1125అర్జీల్లో 796మందికి రూ.6,85,24,977లు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, కార్యదర్వి జ్యోతిరావు, ఆవుల రామక్రిష్ణ, పొట్లూరి శ్రీనివాసులు, టిడిపి నాయకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బాల్య స్మృతులను గుర్తు చేసుకున్న మంత్రి ఆనం

చేజర్ల డిసెంబర్ 5 ప్రభాతవార్త చిన్నతనంలో పాఠశాలలో జరిగినన బాల్య స్మృతులను రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గుర్తు చేసుకున్నారు. చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్,టీచర్స్ మీటింగ్‌కి ఆయన ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆ నాటి తీపి గుర్తులను నెమరవేసుకున్నారు. గురువుల బెత్తం దెబ్బలు తీపి జ్ఞాపకాలుగా మిగిలిపోయాయని,దెబ్బలు తిన్న అరచేతులే నేడు ఉన్నత స్థానాలలో సంతకాలు చేస్తున్నాయని అన్నారు. ఆనాటి సంగతులు గురువుల గొప్పతనాన్ని ఆనం నేటి తరం విద్యార్థులకు వివరించే ప్రయత్నం చేశారు. సోషల్ వీడియోను విద్యార్థులకు చూపించారు. ఆవీడియోలో ఏఎస్,ఐపిఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ వంటి అత్యున్నత రంగాలలో మంచి గుర్తింపు పొందిన వారందరు తమకు విద్యాబుద్దలు నేర్పించిన ఉపాధ్యాయురాలి వద్దకువచ్చి ఆమెతో వారి అనుబంధాన్ని గుర్తు చేసుకోవడం తాము ఆనాడు తిన్న బెత్తం దెబ్బలను అరచేతులను చూపించి మరలా కొట్టమని అడగడం వంటి మధురమైన దృశ్యాలను విద్యార్థులకు మంత్రి చూపించి బెత్తం దెబ్బల మాదుర్యాన్ని గురువులకు ,విద్యార్థులకు ఉన్న అవినాభావ అనుబంధాన్ని నేటి తరం విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరు తల్లిదండ్రులను గౌరవిస్తు సత్ప్రవర్తనతో ముందుకు సాగితే విజయాలను అందిపుచ్చుకోవచ్చునని అన్నారు. మంచి పౌరులుగా రాణించి సమాజానికి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులకు సూచించారు.సోషల్‌మీడియా వీడియోను మంత్రి ఆనం విద్యార్థులకు వివరించిన తీరు ప్రతి ఒక్కర్ని ఆలోచింప చేసింది. విద్యార్థులలో స్ఫూర్తి నిపింది.

సాంకేతిక ,విజ్ఞాన ప్రదర్శన తిలకించిన ఆనం

చేజర్ల డిసెంబర్ 5 ప్రభాతవార్త చేజర్లలలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంకేతిక విజ్ఞాన ప్రదర్శనను రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం తిలకించా రు.అలాగే లెర్నింగ్ టూల్స్‌ని పరిశీలించారు. ఈ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గోన్నారు .పాఠశాలకు విచ్చేసిన ఆనంకు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. చిన్నారులు ప్రదర్శించిన స్వాగత గీతం అందర్ని ఆకట్టుకుంది.ఈ సమావేశంలో ఒ చిన్నారి పేరెంట్ టీచర్ మీటింగ్ ఆవశ్యకతను చక్కగా వివరించింది. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆనం కాసేపు ముచ్చటించారు.అంతకు ముందు చేజర్లకు విచ్చేసిన మంత్రి ఆనంకు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఘనంగా స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు తాళ్లూరు గిరినాయుడు మాజీ ఎంపిపిలు, అన్నలూరు శ్రీనివాసులునాయుడు, రావి పెంచలరెడ్డి, కొమ్మి సిద్దుల నాయుడు, మందల టిడిపి కన్వీనర్ షేక్ సిరాజు ద్దీన్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తలపనేని జయంతుల నాయుడు, అచ్చాల నారాయణరెడ్డి, రవి లక్ష్మీనరసారెడ్డి, గోనుగుంట రాంబాబు,చీర్ల వెంకటేశ్వర్లు, కొమ్మిసుబ్బానాయుడు, సొసైటీ అధ్యక్షులు బూదల్ల వీరరాఘవరెడ్డిప్రజాప్రతినిధులు అధికారులు పాల్గోన్నారు.

అందరి అశీస్సులతో క్షేమంగా ఉన్నాను : మాజీ ఎమ్మెల్యే

కావలి,డిసెంబర్ 5 ప్రభాతవార్త : అందరి అశీస్సుల తోటి భగవంతని ఆశీస్సులతోటి నా బైపాస్ సర్జరీ విజయవంతమై కొలుకుంటూ ఉన్నానని